

# ముచ్చుపిట్ట

ఆకుల-చలపతిరావు

## గోదావరి

నదిపైన తేయంపాయ దాటటం మాకు నిత్యావసరం. ఒకరోజు శీతాకాలపు సాయంత్రం నది దాటుతున్నాను. పడవలో నేనూ, సరంగూ, మరో ఐదుగురూ ఉన్నాం. తెరచాపవాలు మీద పడవ జోరుగా పోతోంది. సరంగు అలవోకగా తెడ్డు వేస్తున్నాడు. రేవుదాటి అద్దరి చేరేసరికి గంటా గంటలోపు పడుతుంది. గాలి వాటం బట్టి పడవ వేగం ఉంటుంది.

బంగారు నీరెండకు గోదావరి నీళ్ళు మిలమిల మెరుస్తున్నాయి. నది కిరు వైపుల గట్లమీదా, నదిలోని లంకల్లోనూ విరబూసిన జనపచేలు. దూరానికి చేమంతితోటల్లోనో, ముద్దబంతి తోటల్లోనో ఉన్నాయి. పైరుగాలికి జానపదనృత్యం చేస్తున్నట్టు ఊగుతున్నాయి. బలే సాయంత్రం. జానపద కథలోని ప్రయాణంలావుంది ఆరోజు ప్రయాణం. నా ఊహలు ఆపిపడవలో వచ్చిపడ్డాను.

నలుగురిలో ఇద్దరు వ్యాపారులనుకుంటా కొబ్బరి వ్యాపారం గురించి ముచ్చటించుకుంటున్నారు. ఒకతను రైతు. కూడా గడ్డిమోపు. దీర్ఘంగా ఆలోచిస్తూ మోపులోంచి చెంగలు పరకలు లాగికొరికి నదిలో ఉమ్ముతున్నాడు. వీళ్లుకాక మరో ఇద్దరు.

పిట్టల్ని పట్టుకునేవాళ్లనుకుంటా. మూడు పంజరాల్లో పిట్టలు-మాటల్ని బట్టి వాళ్ళు తాతా మనవల్లా ఉన్నారు. తాతకు అరవై డెబ్బై మధ్య వయస్సు ఉంటుంది. ముడతలు పడిన శరీరం. పంచి కట్టుకుని భుజంపై తువ్వాలు కప్పకున్నాడు. జుట్టు వెండిలా మెరుస్తోంది. కాళ్ళకు చెప్పులు లేవు. చుట్ట ముట్టించాడు. మనవడికి ఇరవైలోపు వయస్సుంటుంది. నిక్కరు చిరుగుల బనీను, తలపాగా చేతిలో తుమ్మకర్ర దగ్గర మూడు పంజరాల్లో మచ్చుపిట్ట లున్నాయి. ఇంకా వుల్లలు, ఉచ్చులు, జిగురు ఉన్నాయి. సరంగు వాళ్ళతో సంభాషణ ప్రారంభించాడు.

"ఏ ముత్తేలయ్యా ఇయ్యాల పిట్టలేం దొరికినట్టు నేదే?"

'అవును' ముసలతని ముక్తసరి సమాధానం.

'ఎంతదూరం తిరిగారేటి'

'ఏటిగట్టే-తుమ్మదొంకలు సూసుకుంటూ అలా ఆదుర్రుదాకా కాళ్ళరిగేలా తిరిగేం'

'ఇరవై మైళ్ళు తిరిగినా ఒక్క పిట్టా దొరకదేం?'

'ఈరోజు కొత్తేటి. నెలనుంచి ఇదే యవ్వారం'

'ఏంక్నాదు. సంతకదా గిరాకుండేది'

'అవును మావూ అదే ఆసపడ్డాం'

'ఏటి చిన్నోడు అట్టా ముటముట లాడతన్నాడేటి?'

'ఏముంది. రోజూ బాగోతమే. పిట్టలేట మానెయ్యాలట. ఇత్తప్ప మరి

వాకేటిచాతే?'

'మువ్వాట చెప్పకు. ఏటి చాత కాదు. ఇంటికాడకూకుని తాడుపేను కొని గోదినీ లేసుకోమని ఎన్నిసార్లు చెప్పాను'

అంటూ మనవడు మండిపడ్డాడు.


'ఆ సెప్పకీ. గుడ్డొచ్చి పిల్లనెక్కిరించిం దంటిదే! మా అయ్యా, ఆళ్ళయ్యా పిట్టట్టుకునే బతికారు'

'ఏటి ఎక్కిరించడం. అవ్వడు పిట్టలు దొరికాయి. ఆళ్ళు బతికారు. ఇవ్వడు పిట్టలేడయ్. ఉన్నయ్ గన్నేటగాళ్ళకే చాలక? మనదాకా ఏడొత్తాయి. పిట్టంతా చేలో ఇసంసేపలుదిని చావ లేదా తాతా? వత్తగొట్టు, చిలకబాతు ఇవ్వడేడున్నాయ్? చివరికి మచ్చుపిట్ట లక్కూడా నూకలేయలేని రోజులొత్తా యనే నాబాద"

"ఓహో! ఇనుకోండీయని బాధ! ఓర్నా పిచ్చి సన్నాసీ రోజులు ఎట్టెల్ల కాలం ఇలా ఉండవురా'

'మరినువ్వు చెప్పాల. ఆ మారే రోజు కోసం జపం చేత్తా కూకుంటామా'

ఇలా తాత మనవడు పాట్లా డుకుంటున్నారు. సరంగు ప్రేక్షకుడ య్యాడు. తెరచాపకు గాలివాటంతో డైంది. నావ వేగంగా పోతోంది. ఆకా శంనుంచి వెండిమబ్బుతునకలు గోదా రినీటిలో తేలియాడుతున్నాయి. లంక మీద గడ్డికోసిన రైతులు పడవకోసం అరుస్తున్నారు. గోదారినీటి అలలు పడ వను తాకి చిట్లిపోతున్నాయి. జల్లులు నావలో పడుతున్నాయి. చేపలకోసం నీటిలో ఐలా వదులుతున్న బెస్తలు 'వద లాలి ఐలు–హైలెస్సా' సాగాలి నావ–హైలెస్సా' చిలకాల గోదారి–హైలెస్సా, పట్టాలి పరిగెలు–హైలెస్సా' అంటూ వేటపాట అందుకున్నారు. వాళ్ళ ఇద్దరు బెస్తలు దోనెమీద పోతున్నారు. పాట పాడుకుంటూ కొడుకు పాడుతున్న పాటకు తండ్రింత కలువుతున్నాడు. విరిచివట్టు మధ్యలో పాటాపాడు. 'అయ్యా ఈరోజైనా చేపలు పడ తాయా?' అని ప్రశ్నించాడు కొడుకు. అతనేం మాటాడలేదు. మా పడవ ముందుకు వచ్చేసింది. వాళ్ళమాటలు





మాకు వినబట్టంలేదు.

మా పడవ వద్దుకు దగ్గరౌతోంది. మనవడు మంచున్నాడు. చేతిలో ఒక పంజరం ఉంది. చూస్తుండగా దాని తలువు తెరిచాడు. మచ్చుపిట్టను చేతి లోకి తీసుకున్నాడు. ఆత్మీయంగా దాన్ని దువ్వాడు. ముద్దుపెట్టుకున్నాడు.

'ఎగిరిపోద్దిరా' తాత గట్టిగా కేక పెట్టాడు. వాడే వినిపించుకోలేదు. పిట్టని గాల్లో ఎగరేసాడు. పంజరాన్ని గోదార్లో విసిరేసాడు. వెంటవే రెండోది, మూడోది వదిలేసాడు. 'బతుకు బుగ్గై పోద్దీ'తాత అరుస్తూనే ఉన్నాడు.

ఈ హడావిడిలో తెరచాప దించడం మరిచాడు సరంగు. వద్దు దగ్గరైంది. ఒక్క అంగలో వద్దు మీదకు దూకాడు మనవడు. వేగంగా వద్దును డీకొంది పడవ.




MAHARAJA WHITELINE | ZASS GERMANY

INTERNATIONAL RANGE

★ డోమ్ వైపర్ ★ వాటర్ డ్రైనేజ్ సిస్టమ్ ★ కార్డ్ వైండింగ్ సిస్టమ్ ★ ఒక ఫిక్స్‌డ్ మరియు 4 పరస్పరం మార్చిడికి వీలైన బ్లేడ్‌లు ★ షాక్‌ప్రూఫ్ ఎ.బి.ఎస్. బాడీ ★ ఏకబిగిని 60 నిముషాలు పాటు నడిచే సిలికాన్ మోటారు.

MAHARAJA WHITELINE

PREMIUM MIXER GRINDER

డిస్ట్రిబ్యూటర్: M/s. గోపవరపు & కం.,

11-25-385, మెయిన్‌రోడ్, విన్నకోటవారి చౌక్, విజయవాడ-520 001, ఫోన్: 568887.

Vee Yes